# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
## జిల్లా కలెక్టరు వారి కార్యాలయము, గుంటూరు.
## విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ ప్రకటన

ఆర్.సి. నెం. ఎ1/461/2016. తేది. 27-03-2017

విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక ఉద్యోగ నియామకముల క్రింద 1) అంధులు, 2) బధిరులు, (చెవిటి, మూగ) మరియు 3) శారీరక అంగవైకల్యము గల వారికిమాత్రమే ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము జిల్లా కలెక్టరు,గుంటూరు వారి పరిధిలో ఈ దిగువ చూపబడిన ఉద్యోగముల ఖాళీలను భర్తీ చేయుటకు గాను అర్హతకల విభిన్న ప్రతిభావంతులైన స్త్రీ/పురుష అభ్యర్థులనుండి దరఖాస్తులు ఆహ్వానించటమైనది. తేది. 09.04.2017 సాయంత్రం గం.5-00ల వరకు సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, బృందావన్‌గార్డెన్స్, 4వ లైను, గుంటూరు - 522 006 నందు నిర్ణీతనమూనాలో దరఖాస్తు స్వీకరించబడును. గడువుతరువాత వచ్చిన దరఖాస్తులు మరియు అసంపూర్ణ దరఖాస్తులు తిరస్కరించబడును. అభ్యర్థులు తమ అర్హతల మేరకు ఉద్యోగమునకు విడివిడిగా దరఖాస్తు చేయవలెను.

## గ్రూపు - 4 (మినిస్టిరీయల్ సర్వీసెస్)

| వరుస సంఖ్య | ఉద్యోగము పేరు | ఉద్యోగ ఖాళీల సంఖ్య | కేటగిరి | | | విద్యార్హత |
|---|---|---|---|---|---|---|
| | | | అంధులు | బధిరులు | శారీరక వికలురు | |
| 1 | జూనియర్ అసిస్టెంట్ | 6 | 4 | 1 | 1 | డిగ్రీతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం |
| 2 | టైపిస్టు | 1 | 1 | - | - | డిగ్రీతోపాటు టైపురైటింగ్ తెలుగు మరియు ఇంగ్లీషు హయ్యర్‌గ్రేడ్‌ల యందు ఉత్తీర్ణత |
| 3 | జూనియర్ స్టెనో కం టైపిస్టు | 1 | 1 | - | - | డిగ్రీతోపాటు టైపురైటింగ్ తెలుగు మరియు ఇంగ్లీషు హయ్యర్‌గ్రేడ్‌లు మరియు షార్ట్‌హ్యాండ్ ఇంగ్లీషు హయ్యర్ గ్రేడ్‌ల యందు ఉత్తీర్ణత |
| 4 | జూనియర్ అకౌంటెంట్ (క్లరికల్) | 2 | - | 1 (ʊ) | 1 | బి.కాం., ఉత్తీర్ణత మరియు కంప్యూటర్ పరిజ్ఞానం |
| | మొత్తం | 10 | 6 | 2 | 2 | |

# క్లాస్- 4 (లాస్ట్ గ్రేడ్ సర్వీసెస్)

| వరుస సంఖ్య | ఉద్యోగము పేరు | ఉద్యోగ ఖాళీల సంఖ్య | కేటగిరి | | | విద్యార్హత |
|---|---|---|---|---|---|---|
| | | | అంధులు | బధిరులు | శారీరక వికలురు | |
| 1 | ఫిషరీస్ | 1 | 1 | - | - | ఏడవ తరగతి ఉత్తీర్ణత మరియు మూడు నెలల ఫిషరీస్ ట్రైనింగ్ |
| 2 | మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మేల్) | 3 | 2 (జనరల్) 1 (స్త్రీ) | - | - | ఇంటర్మీడియెట్‌తోపాటు గుర్తింపు పొందిన సంస్థ నుండి యం.పి.హెచ్.ఏ. ఉత్తీర్ణత |
| 3 | ల్యాబ్ టెక్నిషియన్ గ్రేడ్-2 | 1 | - | 1 | - | పదవ తరగతితో పాటు గుర్తింపు పొందిన సంస్థ నుండి డి.యం.యల్.టి. ఉత్తీర్ణత |
| 4 | ఫార్మాసిస్ట్ గ్రేడ్-2 | 1 | 1 | - | - | ఇంటర్మీడియెట్‌తోపాటు గుర్తింపు పొందిన సంస్థ నుండి డి-ఫార్మసి ఉత్తీర్ణత |
| 5 | ఆఫీస్ సబార్డినేట్ | 8 | 2 | 3 | 3 | ఏడవ తరగతి ఉత్తీర్ణత |
| 6 | వాచ్‌మెన్ | 2 | 2 | - | - | ఐదవ తరగతి ఉత్తీర్ణత |
| 7 | పి.హెచ్. స్వీపర్/ స్వీపర్/ | 3 | 2 | - | 1 | చదువుట, వ్రాయుట |
| 8 | పి.హెచ్. వర్కర్ | 12 | 5 | 4 | 3 | చదువుట, వ్రాయుట |
| 9 | డ్రైన్ క్లీనర్ | 1 | 1 | - | - | చదువుట, వ్రాయుట |
| 10 | ట్రాక్టర్ వర్కర్ | 1 | 1 | - | - | చదువుట, వ్రాయుట |
| 11 | ట్రాక్టర్ మజ్దూర్ | 1 | 1 | - | - | చదువుట, వ్రాయుట |
| 12 | వంట మనిషి | 1 | 1 | - | - | చదువుట, వ్రాయుట |
| 13 | రీడింగ్ రూమ్ అటెండర్ | 1 | 1 | - | - | ఏడవ తరగతి ఉత్తీర్ణత |
| 14 | బోర్‌వెల్ అటెండర్ | 1 | 1 | - | - | పదవ తరగతితో పాటు గుర్తింపు పొందిన సంస్థ నుండి ఐ.టి.ఐ. ఫిట్టర్ ఉత్తీర్ణత |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 15 | ల్యాబ్ అటెండర్ | 1 | 1 | - | - | పదవ తరగతితో పాటు గుర్తింపు పొందిన సంస్థ నుండి ల్యాబ్ టెక్నిషియన్ ఉత్తీర్ణత |
| 16 | యం.యన్.ఓ. | 1 | 1 | - | - | పదవ తరగతితో పాటు గుర్తింపు పొందిన సంస్థ నుండి యం.యన్.ఓ. ఉత్తీర్ణత |
| 17 | తోటి | 1 | 1 | - | - | చదువుట, వ్రాయుట |
| 18 | కామాటి | 1 | - | - | 1 | చదువుట, వ్రాయుట |
| 19 | మెటర్నరీ అసిస్టెంట్ | 1 | 1 | - | - | ఇంటర్మీడియెట్‌తోపాటు గుర్తింపు పొందిన సంస్థ నుండి యం.పి.హెచ్.ఏ. ఉత్తీర్ణత |
| 20 | హెల్త్ అసిస్టెంట్ | 1 | 1 | - | - | పదవతరగతితోపాటు గుర్తింపు పొందిన సంస్థ నుండి యం.పి.హెచ్.ఏ. ఉత్తీర్ణత |
| | మొత్తం | 43 | 27 | 8 | 8 | |

<u>నియమ నిబంధనలు</u>

1) ప్రభుత్వ ఆదేశానుసారం జి.ఓ. నెం. 37, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ మరియు విభిన్న ప్రతిభా వంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ తేది. 18.07.2016 ననుసరించి జిల్లా మెడికల్ బోర్డు చే జారీ చేయబడిన సదరం సర్టిఫికెట్ నందు అంధులకు, మరియు శారీరక వికలత్వము 40%, మరియు బదిరులకు 75 డిసిబుల్స్ అంతకు పైబడిన అంగవైకల్య ధృవీకరణ పత్రము ఉండవలెను.

2) ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.22, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ మరియు విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ తేది. 25.05.2011 ననుసరించి ఎంపిక చేయబడిన చెవిటి, మూగ,/శారీరక వికలత్వము/అంధత్వము కేటగిరికి చెందిన అభ్యర్థులను విశాఖపట్టణములోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందుఅప్పిలేట్ మెడికల్ బోర్డుచే జారీచేసిన ధృవపత్రములోని వికలత్వ శాతం పరిగణనలోనికి తీసుకొనబడును.

3) వివిధకేటగిరిలలోని ఖాళీలపోస్టుల వివరములను అనివార్యపరిస్థితులనుబట్టి సంఖ్య పెరగవచ్చును. తగ్గవచ్చును.

4) ఈ నియామకాలు నిర్వహించుటకు లేదా రద్దు పరచుటకు అధికారము జిల్లా కలెక్టర్ వారికి కలదు.

5) నకిలీ సర్టిఫికెట్ అని గుర్తించినచో వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొనబడును.

6) గుంటూరు జిల్లాకు చెందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు.

7) అర్హతను బట్టి ఒక్క పోస్టుకు ఒక దరఖాస్తు మాత్రమే దాఖలు చేయవలెను.

8) అంధులు మరియు బదిరులు వారి కొరకై నడపబడుచున్న ప్రత్యేక పాఠశాలలో చదివి నట్లయితే వారియొక్క తల్లితండ్రుల నివాసప్రాంతాన్ని వారి స్థానిక ప్రాంతముగా గుర్తించబడును.

9) సమాచారము /సందేహ నివృత్తి కొరకు అవసరమైనచో పోన్ నెంబరు 0863-2323329కు ఫోన్ చేయవచ్చును.

<u>దరఖాస్తుతోపాటు జతపరచవలసిన సర్టిఫికెట్స్</u>

1. వయస్సు 31.03.2017నాటికి 18 సం.లు నిండి 52 సం.లు లోపు (42 + 10) ఉండవలెను. పుట్టిన తేది ధృవపత్రము జతపరచవలెను.

2. స్టడీ సర్టిఫికెట్స్ 4వ తరగతి నుండి 7వ తరగతి వరకు / 10వ తరగతి వరకు జత చేయవలెను. పాఠశాలలో చదవని పక్షంలో ఆకాలమునకు సంబంధించి, సంబంధిత తాహసీల్దారుగారిచే పొందిన నివాస మరియు ధృవీకరణ పత్రము జతచేయవలెను.

3. ఎంప్లాయిమెంట్ కార్డు నకలు జతపరచవలెను.

4. ప్రకటనలో పేర్కొన్న ఉద్యోగమునకు సూచించిన విద్యార్హతలకు సంబంధించిన ఉత్తీర్ణత మార్కుల జాబితాను తప్పక జతపరచవలెను.

5. రేషన్ కార్డు, ఓటరు కార్డు / ఆధార్ కార్డు జత చేయవలెను.

6. పైన తెల్పిన సర్టిఫికెట్స్ యొక్క జిరాక్సు కాపిలను, మరియు పాస్‌పోర్టు సైజు ఫోటో పై గెజిటెడ్ అధికారిచే ధృవీకరణ చేసి దరఖాస్తు ఫారముతో సమర్పించవలెను. అలా లేనియెడల దరఖాస్తును తిరస్కరించబడును.

నిర్ణీత నమూనాలో పూర్తి చేయబడిన దరఖాస్తును సీల్డు కవరులో ఉంచి ఏ ఉద్యోగమునకు దరఖాస్తు చేస్తున్నారో కవరు పై స్పష్టముగా వ్రాసి సహాయ సంచాలకులు విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, బృందావన్ గార్డెన్స్ 4వ లైను, గుంటూరు - 522 006 నందు దరఖాస్తుదారు లేదా దరఖాస్తుదారుకు సంబంధించిన ఎవరైననూ సమర్పించవచ్చును. లేదా రిజిష్టరు పోస్టు ద్వారా చివరి తేది లోగా కార్యాలయము చేరునట్లుగా పంపవలెను. తపాలాశాఖ జాప్యమునకు ఎట్టి బాధ్యత లేదు.

గుంటూరు జిల్లా నందు విభిన్న ప్రతిభావంతులకు నిర్దేశించబడిన ప్రత్యేక ఉద్యోగ నియామక కొరకు నమూనా దరఖాస్తు ఈ దిగువన ఇవ్వబడినది.

గుంటూరు,
తేది. 27.03.2017

సం/- కాంతిలాల్ దండే, ఐ.ఏ.యస్.
కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్
గుంటూరు జిల్లా.

// By ORDER //

Assistant Director
Welfare of Differently Abled & Sr. Citizens
Guntur.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

## విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి

## నిర్ణీత నమూనా దరఖాస్తు

శ్రీయుత గుంటూరు జిల్లా కలెక్టర్ వారికి ..............................................ఉద్యోగమునకు దరఖాస్తు

ఫోటో

1. అభ్యర్థి పూర్తి పేరు :
   (విడి అక్షరములలో ఇంటిపేరుతోసహా)
2. తండ్రి / భర్త పేరు :
3. పుట్టిన తేదీ, వయస్సు :
4. జన్మస్థలము :
5. శాశ్వత చిరునామా :
6. ప్రస్తుత చిరునామా :
7. కులం (ఉపకులంతో సహా): పురుషుడు/స్త్రీ :
8. వికలత్వ వివరములు: అంధులు ( ) బదిరులు ( ) శారీరక వికలురు ( )
   (సదరం చే జారీచేయబడిన వైద్య
   ధృవీకరణపత్రము జతచేయండి) వికలత్వ శాతం ( )
9. మాతృభాష :
10. విద్యార్హతలు :
    ఏ) సాధారణ విద్యార్హత :
    బి) సాంకేతిక విద్యార్హత :
11. 4వ తరగతి నుండి అర్హత పరీక్ష వరకు దరఖాస్తుదారు చదివిన విద్యాసంస్థలపేర్లు :

| విద్యాసంస్థ పేరు/చిరునామా | విద్యాసంస్థలో | | ఉత్తీర్ణత |
|---|---|---|---|
| | ప్రవేశించిన తేదీ. | విడిచిన తేదీ | |
| | | | |

12. అర్హత పరీక్ష మార్కుల వివరములు :

| రిజిష్టర్డ్ నెం. | పాసైనపరీక్ష మరియు తేదీ | మొత్తంమార్కులు | సాధించినమార్కులు | శాతం |
|---|---|---|---|---|
| | | | | |

13. ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ నెం. :
    మరియు తేదీ.

ఏ మెడికల్ అథారిటీ చేత నేను ప్రభుత్వ సర్వీసులకు అనర్హుడనని ఎప్పుడు ప్రకటింపబడలేదు. మరియు ఈ దరఖాస్తులో తెల్పిన వివరములు నాకు తెలిసినంతవరకు వాస్తవమని ధృవీకరించుచున్నాను.

ప్రదేశము:

తేది: అభ్యర్థి సంతకము

జతపరచబడిన సర్టిపికెట్స్: